ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.30.01.2026 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు అసోంలోని దిబ్రూఘర్‌లో 1,715 కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు.

2. విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఈరోజు న్యూఢిల్లీలో పాలస్తీనా, కొమొరోస్, లిబియా విదేశాంగ మంత్రులతో సమావేశమయ్యారు.

3. న్యూఢిల్లీలో వచ్చే నెల జరగనున్న ఇండియా AI ఇంపాక్ట్ సదస్సు 2026లో పాల్గొనడానికి పేవ్ఎక్స్, స్టార్టప్‌ల నుండి దరఖాస్తులను ఆహ్వానించింది.

4. మహిళల ప్రీమియర్ లీగ్ WPL క్రికెట్‌లో భాగంగా ఈ రాత్రి గుజరాత్ జెయింట్స్, ముంబై ఇండియన్స్ తో తలపడనుంది.

----------------------------

**REV. AMIT SHAH - PROJECTS**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు అసోంలోని దిబ్రూఘర్‌లో రెండవ శాసనసభ సముదాయంతో సహా 1,715 కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు. దిబ్రూఘర్‌లో జరిగిన బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. భారత్-యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం వల్ల యూరోపియన్ దేశాలకు అసోం టీ ఎగుమతులు పెరుగుతాయని షా పేర్కొన్నారు.

**S/B – AMIT SHAH**

అస్సాంను వరద రహిత రాష్ట్రంగా మార్చేందుకు కేంద్రం చర్యలు తీసుకుందని మంత్రి చెప్పారు. శాంతి, భద్రత, పరిశ్రమల అభివృద్ధి, వరద రహిత అస్సాం కోసం వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయాలని అమిత్ షా ప్రజలను కోరారు.
అస్సాంను నిర్లక్ష్యం చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ.. కాంగ్రెస్ తన ఓటు బ్యాంకు రాజకీయాల కోసం చొరబాట్లను ఆయుధంగా వాడుకుందని అమిత్ షా ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను తీసుకువస్తోందని తెలిపారు. గతంలో అస్సాం అంటే హింస, అలజడులకు పేరుగా ఉండేదని, ప్రస్తుతం బీజేపీ పాలనలో శాంతికి, అభివృద్ధికి కేంద్రంగా మారిందని చెప్పారు. అనంతరం.. ధేమాజీ జిల్లాలో జరిగిన తకామ్ మిసింగ్ పోరిన్ కెబాంగ్ యువజనోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ, కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ కూడా పాల్గొన్నారు. 10వ మిసింగ్ యువజనోత్సవంలో కేంద్ర మంత్రి ప్రసంగిస్తూ.. ప్రకృతిని కాపాడటంలో మిసింగ్ సమాజం చేస్తున్న కృషిని, వారి సంస్కృతిని ఆయన అభినందించారు. అస్సాం ప్రభుత్వం 200 ప్రాథమిక పాఠశాలల్లో మిసింగ్ భాషను బోధనా భాషగా ప్రవేశపెట్టిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం తర్వాత మంత్రి అక్కడ బీజేపీ కార్యకర్తలతో సమావేశమయ్యారు.

**NSD**

-------------------------

**VP GANDHI TRIBUTE, PM GANDHI**

ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు న్యూఢిల్లీలోని ఉపరాష్ట్రపతి నివాసంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. న్యాయం, సామరస్యం, సమగ్ర సమాజం వంటి మహాత్మా గాంధీ విలువలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉపరాష్ట్రపతి సామాజిక మాధ్యమ పోస్ట్ లో పేర్కొన్నారు. గాంధీ అవలంబించిన సత్యం, అహింస, నిస్వార్థ సేవ వంటి ఆదర్శాలు మానవాళికి స్ఫూర్తినిస్తూనే

ఉంటాయని రాధాకృష్ణన్ ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా మహాత్మా గాంధీ 78వ వర్ధంతిని పురస్కరించుకుని ఈ సాయంత్రం న్యూఢిల్లీలోని గాంధీ స్మృతిలో జరిగిన సర్వమత ప్రార్థనా సమావేశానికి ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు.

**NSD**

------------------------

**JAISHANKAR - LIBYA**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ ఈ మధ్యాహ్నం ఢిల్లీలో లిబియా విదేశాంగ మంత్రి ఎల్తాహెర్ ఎల్బౌర్‌తో సమావేశమయ్యారు. వాణిజ్యం, వ్యాపారం, మౌలిక సదుపాయాలు, ఇంధన రంగాలలో సహకారాన్ని పెంపొందించడంపై వారు చర్చలు జరిపారు. లిబియా పరిస్థితి గురించి చర్చించిన తీరును డాక్టర్ జైశంకర్ ప్రశంసించారు. ఈ ప్రాంతంలో శాశ్వత శాంతి, స్థిరత్వం కోసం భారత్ మద్దతు ఇస్తుందని చెప్పారు.

**NSD**

------------------------

**JAISHANKAR - COMOROS**

భారత్, కొమొరోస్ దేశాలు ఈరోజు ఆరోగ్యం, క్రీడలు, మౌలిక సదుపాయాలు, రంగాలలో సహకారంపై చర్చలు జరిపాయి. విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఈరోజు న్యూఢిల్లీలో కొమొరోస్ విదేశాంగ మంత్రి ఎంబా మోహమ్మద్‌తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఉభయ పక్షాల మధ్య తరచుగా చర్చలు జరగాల్సిన ప్రాముఖ్యతపై భారత్, కొమొరోస్ ఏకాభిప్రాయానికి వచ్చాయి.

**NSD**

------------------------

**JAISHANKAR ARAB SECRETARY**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఈరోజు న్యూఢిల్లీలో అరబ్ లీగ్ సెక్రటరీ జనరల్ అహ్మద్ అబుల్ గైత్‌తో సమావేశమయ్యారు. వివిధ రంగాలలో సహకారాన్ని, దేశాలమధ్య

సంబంధాలను బలోపేతం చేయటం గురించి తాము విస్తృతంగా చర్చించినట్లు డాక్టర్ జైశంకర్ ఒక సామాజిక మాధ్యమ పోస్ట్‌లో తెలిపారు. ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలపై కూడా తాము అభిప్రాయాలను పంచుకున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

**NSD**

------------------------

**JAISHANKAR - PALASTINE MINISTER**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఈరోజు న్యూఢిల్లీలో పాలస్తీనా విదేశాంగ మంత్రి వర్సెన్ అఘాబెకియన్ షాహిన్‌తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో భారత్, పాలస్తీనాల మధ్య అభివృద్ధి, సహకారాన్ని ఇరువురు నాయకులు సమీక్షించారని.. దీనిని ముందుకు తీసుకెళ్లేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఏకాభిప్రాయానికి వచ్చినట్లు డాక్టర్ జైశంకర్ సామాజిక మాధ్యమ పోస్ట్‌లో తెలిపారు.

**NSD**

------------------------

**ASHWINI - AI SUMMIT - early**

ఫిబ్రవరి 16 నుండి 20వ తేదీ వరకు న్యూఢిల్లీలో జరగనున్న ఇండియా-ఏఐ ఇంపాక్ట్ సదస్సు 2026 ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకు జరిగిన అన్ని ఏఐ సదస్సులలో కెల్లా అతిపెద్దది కాబోతోందని ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. ఈ మధ్యాహ్నం న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ, ఏఐ ఇంపాక్ట్ సదస్సులో 100 మందికి పైగా సీఈఓలు పాల్గొంటున్నారని తెలిపారు. ప్రదానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతతో భారత్ తన కృత్రిమ మేధా వ్యవస్థను అభివృద్ధి చేసిన తీరును ఆయన ప్రశంసించారు

**S/B ASHWINI VAISHNAW**

**NSD**

------------------------

**WAVEX-INDIA AI IMPACT SUMMIT**

న్యూఢిల్లీలో వచ్చే నెల జరగనున్న ఇండియా AI ఇంపాక్ట్ సమ్మిట్ 2026లో పాల్గొనడానికి వేవ్ఎక్స్ స్టార్టప్‌ల నుండి దరఖాస్తులను ఆహ్వానించింది. ఇండియా AI ఇంపాక్ట్ సదస్సు వచ్చే నెల 16న ప్రారంభమై 20 వరకు కొనసాగుతుంది. భారత్ లో వేగంగా అభివృద్ధి చెందుతున్న కృత్రిమ మేధా వివిధ రకాల పరిష్కారాలను ప్రదర్శించడానికి, సహకారాన్ని పెంపొందించడానికి ఈ సదస్సు కీలకమని సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ తెలిపింది. సదస్సులో భాగంగా వేవ్ఎక్స్ ఒక ప్రత్యేకమైన స్టార్టప్ ఎగ్జిబిషన్ ప్రోగ్రామ్‌ను ప్రారంభిస్తుంది. ఎంపిక చేసిన స్టార్టప్‌లు వారి AI-ఆధారిత ఉత్పత్తులు, పరిష్కారాలను వివిధ జాతీయ, అంతర్జాతీయ ప్రేక్షకులకు ప్రదర్శించడానికి వీలు కల్పిస్తుంది. సృజనాత్మక, సాంకేతిక పర్యావరణ వ్యవస్థ అంతటా సహకారాన్ని పెంపొందించడానికి, విధాన రూపకర్తలు, పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, ప్రపంచ భాగస్వాములతో పని చేయడానికి ఈ సదస్సు అవకాశాన్ని కల్పిస్తుందని మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

**-------------------------**

**PM - GOYAL ARTICLE**

భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే దార్శనికతతో భారత్-ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం పూర్తిగా ఏకీభవిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ రాసిన కథనాన్ని సామాజిక మాధ్యమ పోస్ట్‌లో పంచుకుంటూ.. మార్కెట్లను విస్తరించేలా, ఉపాధిని కల్పించేలా, దేశ ప్రయోజనాలను కాపాడేలా తమ ప్రభుత్వం ఒప్పందాన్ని కుదుర్చుకుందని ప్రధానమంత్రి తెలిపారు. భారత్-ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం విజయవంతంగా ముగియడం ఒక చారిత్రాత్మక మైలురాయి అని పీయూష్ గోయల్ తన కథనంలో పేర్కొన్నారు. ఈ వాణిజ్య ఒప్పందం వల్ల ప్రతి ప్రాంతం, ప్రతి పౌరుడు అనేక ప్రయోజనాలను పొందుతారని.. ఆర్థిక వ్యవస్థలోని కీలక రంగాలను బలోపేతం చేయటం వల్ల దేశం ఏవిధంగా అభివృద్ధి సాధిస్తుందో మంత్రి వివరించారు.

**NSD**

------------------------

**CRICKET - WPL**

మహిళల ప్రీమియర్ లీగ్  WPL క్రికెట్‌లో భాగంగా గుజరాత్‌లోని కోటంబిలోని వడోదర ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరిగే మ్యాచ్ లో ఈరోజు  గుజరాత్ జెయింట్స్, ముంబై ఇండియన్స్ తో తలపడనుంది. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది.

**NSD**

------------------------

**GOYAL - EU FTA**

యూరోపియన్ యూనియన్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమలులోకి వచ్చిన వెంటనే, అక్కడికి చేసే ఎగుమతులపై భారతదేశం ఎటువంటి పన్ను చెల్లించాల్సిన అవసరం ఉండదని వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. దేశం ఇప్పుడు 50 బిలియన్ అమెరికన్ డాలర్ల కంటే ఎక్కువ వస్త్ర ఎగుమతులను లక్ష్యంగా పెట్టుకోవచ్చని చెప్పారు. ఇది కొత్త ఉపాధి అవకాశాల సృష్టికి కూడా తోడ్పడుతుందని ఆయన పేర్కొన్నారు. భారత్-ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం దేశాన్ని అంతర్జాతీయ భౌగోళిక రాజకీయాల కేంద్రంగా నిలుపుతుందని గోయల్ అన్నారు.

**NSD**

------------------------

**WB ELECTION DOCUMENT**

పశ్చిమ బెంగాల్‌లో జరిగిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ విచారణ ప్రక్రియలో ఎన్నికల సంఘం సూచించిన పత్రాలు కాకుండా ఇతర పత్రాలను సమర్పించిన ఓటర్ల పేర్లను తుది జాబితా నుండి తొలగించనున్నారు. అటువంటి పత్రాలను ఆమోదించి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్

చేసిన సంబంధిత ఎన్నికల అధికారుల కోసం కమిషన్ ప్రత్యేక జాబితాను కూడా సిద్ధం చేసింది.

**NSD**

**------------------------**

**BS DP-I 30.01.2026**

**REV. AMIT SHAH-PROJECTS**

Home Minister Amit Shah today launched projects worth one thousand 715 crore rupees, including the second legislative assembly complex, in Dibrugarh, Assam.

**Addressing a public meeting at Dibrugarh, Mr. Shah said, India-European Union Free Trade Agreement will boost Assam tea exports to European countries. He said that Centre has taken steps to make Assam flood-free. He urged the electors to vote in favour of BJP in next assembly polls for development, peace, security, industry, flood-free Assam.**

**(S/B- AMIT SHAH)**

**Accusing the previous Congress government for neglecting the Assam, Mr. Shah said, Congress used infiltration as weapon for its vote bank politics. He said that under the leadership of Prime Minister Narendra Modi, the government is bringing infrastructure projects for the development of the state. He said, earlier Assam was known for violence and disturbances but under the BJP government the State is now known for peace and development.**

**(S/B- AMIT SHAH)**

**The Minister said, it is a historic day for the people of the State, specially the Upper Assam as the second complex of the**

**Assam Assembly is coming up at Dibrugarh.**

The Home Minister unveiled the projects in the presence of Assam Chief Minister Himanta Biswa Sarma, Union minister Sarbananda Sonowal, and other dignitaries. Mr. Shah laid the foundation stone for 284 crore rupees second legislative assembly complex and MLA hostel as a part of the government's efforts to establish Dibrugarh as the second administrative hub. The project will include a three-storey assembly building, a nine-storey hostel for MLAs, an 800-seat capacity auditorium and a barrack for security personnel. Mr. Shah also inaugurated the first phase of the modern multi-disciplinary sports complex worth 238 crore rupees and laid the foundation stone for its second phase, which will be constructed with an estimated cost of 209 crore rupees.

The first phase of the project includes an indoor stadium, swimming pool, football field, main gallery, tennis, volleyball and basketball courts and hostels. The second phase of the sports facility will have an additional seating space for 30 thousand people, a central playground and an athletic track. The Home minister also laid the foundation stone for the 292 crore rupees Wildlife Health and Research Centre for the treatment of wild animals, and enhanced laboratory facilities along with training units. These will help improve coordination among forest officials, veterinarians and researchers. He also launched 692 crore rupees project for the restoration and rejuvenation of wetlands under the National Disaster Mitigation fund. The project is aimed at restoring and rejuvenating 15 scientifically selected wetlands across nine districts to reduce urban flood risks, enhance the water retention capacity, mitigate the risk of flooding and help in overall flood management of the Brahmaputra River basin in the state.

**After the Dibrugarh, the Home Minister will travel to neighbouring Dhemaji district to attend the Takam Mising Porin Kebang Youth Festival as the chief guest, marking his participation in a major cultural event of the Mising community. He will also interact with the BJP functionaries there.**

**Later in the day, the Union Home Minister is scheduled to travel to Guwahati to hold discussion with party members at the State BJP headquarter. The Union Home Minister will depart for West Bengal this evening after completing his engagements in Assam.**

<><><>AMINUL HAQUE JWADDER/BHUPENDRA/PTIGUWAHATI/MAIL/1329 HRS

**GAURAV** **EP-I**
**30.01.26**

**JAISHANKAR - LIBYA**

External Affairs Minister Dr S Jaishankar met his Libyan counterpart Eltaher Elbaour in Delhi this afternoon. They held productive discussions on advancing cooperation in trade, business, infrastructure and energy domains. Dr Jaishankar appreciated his briefing on the situation in Libya and underscored India's advocacy of dialogue and diplomacy for enduring peace and stability in the region.

**<><>Suparna/1803 hrs**

**GAURAV** **EP-II**
**30-01-2026**

**CRICKET - WPL**

In the Women's Premier League, WPL Cricket, Gujarat Giants will take on Mumbai Indians at Vadodara International Cricket Stadium in Kotambi, Gujarat at 7.30 this evening. Table toppers Royal Challengers Bengaluru defeated UP Warriors by 8 wickets in Kotambi last night.

**<><><> PARAS/NET/1745 HRS**

**GAURAV** **EP I**
**30.1.26**

**ASHWINI - AI SUMMIT - early**

Electronics and Information Technology Minister Ashwini Vaishnaw today said the India-AI Impact Summit 2026 to be held in New Delhi from 16th to 20th February is going to be the biggest AI Summit so far in the entire world. Addressing media in New Delhi this afternoon, Mr Vaishnaw said more than 100 CEOs are joining in the AI Impact Summit. He praised the manner in which India has developed its AI ecosystem and termed it encouraging.

**(S/B ASHWINI VAISHNAW)**

Our correspondent reports that the summit will be the first global AI

summit to be hosted in the Global South.

**<><>Anand/Ph/Suparna/1654 hrs**

**GAURAV EP-I**

**30-01-2026**

**WAVEX-INDIA AI IMPACT SUMMIT**

WaveX, the startup accelerator platform of the Government, has invited applications from startups for participation in the India AI Impact Summit 2026 which is scheduled for next month in New Delhi. The India AI Impact Summit will commence on the 16th of next month and will continue till 20th. Ministry of Information and Broadcasting said that the summit will serve as a key national platform for showcasing innovative Artificial Intelligence (AI) solutions and fostering collaboration across India's rapidly growing AI ecosystem. As part of the summit, WaveX will facilitate a dedicated Startup Exhibition Programme, enabling selected startups to showcase their AI-driven products and solutions to a diverse national and international audience. The MIB Pavilion will also serve as a hub for showcasing cutting-edge and emerging AI technologies in the media and entertainment sector. The Ministry said that it will provide an opportunity for innovators to engage with policymakers, industry leaders, investors, and global stakeholders, fostering collaboration across the creative and technology ecosystem.

**PRIYA/1756 HRS**

**GAURAV EP-I**

**30.01.2026**

**JAISHANKAR - PALESTINE MINISTER**

External Affairs Minister Dr. S. Jaishankar today met with Foreign Affairs Minister of Palestine, Varsen Aghabekian Shahin in New Delhi. In a social media post, Dr Jaishankar said that during the meeting both the leaders reviewed development and cooperation between India and Palestine and agreed on initiatives to take it forward. He added that both sides had also exchanged their views on the Gaza Peace Plan and regional developments.

**<><>ROHAN/VISHNU/1431 HRS**

**BS** **DP-I** **30.01.2026**

**PM-GOYAL ARTICLE**

Prime Minister Narendra Modi has said that the India-EU Free Trade Agreement fully aligns with the vision of making India a developed country. Sharing an article written by Commerce and Industry Minister Piyush Goyal in a social media post, the Prime Minister said that the government has delivered a transformative agreement that expands markets, creates jobs and protects the country's core interests.

Mr Goyal in his article said that the successful conclusion of the India-EU Free Trade Agreement is a historic milestone. The Minister explained how this trade deal will strengthen key sectors of the economy while fostering prosperity, as every region and citizen stands to gain from its many benefits.

**<><>VISHNU/RISHU/1404**

**BS** **DP-I** **30.01.26**

**GOYAL-EU FTA**

Commerce and Industry Minister Piyush Goyal has said that India will not have to pay any tax for its exports to the European Union, as soon as the Free Trade Agreement comes into effect. In an interview, Mr Goyal said the country can now aspire to do over textile exports of 50 billion US dollar. He added, this will also help to create new job opportunities.

**BYTE- GOYAL**

**https://x.com/ANI/status/2017142261864419474?s=20**

Mr Goyal said that the India-EU FTA puts the country at the centre of international geopolitics. The Minister said, this FTA has really no competition. He said, together India and EU will become a multiplier.

**BYTE- GOYAL**

**https://x.com/ANI/status/2017138036019253374?s=20**

**<><>VISHNU/RISHU/1404**

**BS** **DP-I**
**30.01.26**

**JAISHANKAR - COMOROS**

India and Comoros today held discussion on cooperation in health, sports, infrastructure and capacity building. External Affairs Minister Dr S. Jaishankar today held meeting with Foreign Minister of Comoros Mbae Mohamed in New Delhi. During the meeting, India and Comoros agreed on the importance of more frequent engagements between the two sides.

**ROHAN/RISHU/1332**

**BS** **DP-I** **30.01.26**

**JAISHANKAR-ARAB SECRETARY**

External Affairs Minister Dr S Jaishankar held a meeting with Secretary General of League of Arab States Ahmed Aboul Gheit in New Delhi today. In a social media post, Dr Jaishankar said that he had a wide ranging conversation about cooperation and strengthening across various domains. The Minister said they also exchanged views on the recent developments in the region.

**ANAND/RISHU/1304**

**BS** **DP-I**
**30.01.26**

**VP - GANDHI TRIBUTE**

Vice President C.P Radhakrishnan paid floral tributes to the Father of the Nation, Mahatma Gandhi at his portrait, on his death anniversary at the Vice President's Enclave in New Delhi today. In a social media post, Mr Radhakrishnan said that the timeless talisman of Mahatma Gandhi to recall the face of the poorest and weakest person remains a profound moral compass for India's actions and policies. The Vice President also reaffirmed the government's commitment to uphold Gandhi's enduring values in the pursuit of justice, harmony, and an inclusive society. He also expressed

hope that the life and ideals of truth, non-violence, and selfless service that Bapu embodied continue to inspire humanity.

**<><>ROHAN/PRIYA/1412 HRS**

**WB ELECTION-DOCUMENT**

The names of the voters who submitted documents other than those specified by the Election Commission during the Special Intensive Revision hearing process in West Bengal, will be excluded from the final list. The Commission has also prepared a separate list of concerned Election Officers who accepted such documents and uploaded them online. According to Commission sources, if evidence of negligence in duty or violation of rules is found against those officers, legal action will be taken.